



19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 26 అక్టోబర్ 2025


## నామమాత్రపు కూల్చివేతలు..

# ఇద్దేశంలో అక్రమ నిర్మాణాల జోరు....

**పర్మిషన్ గ్రౌండ్ ప్లేస్ 2... నిర్మించేది గ్రౌండ్ ప్లస్ 5..**
**పంచాయతీ పర్మిషన్లతో రెచ్చిపోతున్న బిల్డర్లు..**
**బిల్డర్లకు అండ ..టౌన్ ప్లానింగ్ విభాగం..**
**నోటీసులు ఇచ్చి ...చేతులు దులుపుకున్న అధికారులు..**
**బిల్డర్ల వంటేద్దు పోకడ... మమ్మల్ని ఎవ్వరు ఏమి చేయలేరు...**
**అన్ని తెలిసి అల్లుని నోట్లో శని అన్నట్టు ఉంది వ్యావ్వారం..**
**సూర్య కథనాలకు స్పందించిన జిల్లా అధికారులు..**
**ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించారు..**
**ఎట్టకేలకు కదిలిన కమిషనర్...**



**పటాన్ మేజర్ న్యూస్**

పటాన్ చేరు మండల పరిధిలోని ఇంద్రేశం పేరు చెబితే చాలు, అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా చెప్పవచ్చు, కాలం చెల్లిన పత్రాలతో అధికారులను బురిడీ కొట్టిస్తూ అడ్డదారిలో నిర్మాణాలు చక చక నిర్మిస్తుంటే అధికారులంతా గప్చుప్ గా ఉండడంపై స్థానిక ప్రజలు

మిగతా 2 లో..

## వేలాది మందికి నాణ్యమైన ఆహారం అందిస్తున్న

# అక్షయపాత్ర కృషి ప్రశంసనీయం

## మంత్రి దామోదర్ రాజనర్సింహ.



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా కంది మండలం లో హరే కృష్ణ మూవ్మెంట్ అద్వర్యం లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ నిర్మాణం లో భాగంగా నిర్వహించిన మహా నరసింహ హోమము , గర్భాలయ యంత్ర స్థాపన పూజ కార్యక్రమము లో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ..ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ లో శ్రీ శ్రీ రాధా కృష్ణ విగ్రహాలను ప్రతిష్టించి సనాతన ధర్మ మహోన్నత సంస్కృతిక వారసత్వాన్ని , విలువలను ప్రాచుర్యం లోకి తేవటానికి అద్భుత అధ్యాత్మిక సంస్కృత కేంద్రంగా నిలుస్తుందని మంత్రి వెల్లడించారు . ఈ సందర్భంగా అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆద్వర్యం లో 3 కొత్త ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ వాహనాలను జెండా ఊపి మంత్రి దామోదర్

మిగతా 2 లో..

## పేద విద్యార్థులు....

# ఉన్నత స్థానానికి ఎదగాలి

**రాష్ట్ర గిరిజన ,ఎస్సీ, ఎస్టీ,దివ్యాంగుల , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి......అడ్లూరి లక్ష్మణ్ కుమార్...**

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం 200 కోట్ల రూపాయలతో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను నెలకొల్పుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయమును సందర్శించి విద్యార్థులతో సంభాషించి గురుకులంలో వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి వారికి అదనంగా కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకుని విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించిన విద్యాలయ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు విద్యాశాఖను ముఖ్యమంత్రి వద్దనే ఉంచుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా రాష్ట్ర మంత్రిగా గురుకుల విద్యాసంస్థలో చదువుకుంటున్న విద్యార్థులకు అందిస్తున్న విద్యా మరియు భోజన, వసతి



మిగతా 2 లో..

# సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతకు ఆదర్శం

**సర్దార్ వల్లభాయ్ పటేల్ భావితరాలకు స్ఫూర్తిదాయకం**
**ఏక్ బారత్, శ్రేష్టభారత్ జాతీయ సమైక్యతను తెలియజేస్తాయి**
**దేశం ముందు... ఆ తర్వాతే.ఏదైనా**
**మేరా యువభారత్ కార్యక్రమంపై ప్రెస్ మీట్ లో**
**మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు**

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్ మెదక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని




మిగతా 2 లో..

# పేద విద్యార్థులు... ఉన్నత స్థానానికి ఎదగాలి



(మొదటి పేజీ తరువాయి..)

సౌకర్యాలను నేరుగా తెలుసుకోవడానికి వచ్చానని అన్నారు. ఈ గురుకులంలో బట్టలు ఆరవేయడానికి ప్లాట్ ఫామ్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు ఇతర రిపేర్ల కోసం 15 లక్షలు మొత్తం 25 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని అన్నారు. ఏ రాష్ట్రంలో కూడా చేయని విధంగా రాష్ట్రంలో ఒక్కొక్కటి 200 కోట్లతో 25 ఎకరాల సువిశాల స్థలంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని అందులో ఎస్సీ, ఎస్టీ , బీసీ మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య భోజన వసతి కల్పిస్తామని అన్నారు.గురుకుల విద్యాలయాల్లో చదివే విద్యార్థులు ఐఐటీ, ఐఐఎం లాంటి గొప్ప విద్యా సంస్థలలో ప్రవేశం పొందుతున్నారని అందుకు గురుకుల విద్యాసంస్థల అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. గురుకుల విద్యా సంస్థలలో బడ్జెట్ పరంగా సమస్యలు రాకుండా చూస్తామని టీచింగ్ మరియు నాన్ స్టిచ్చింగ్ స్టాఫ్ సాలరీకి ఇలాంటి సమస్య రాకుండా చర్యలు చేపడతామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆలోచనలతో డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగేందుకు పౌష్టికాహారంతో కూడిన మెనూ నిర్ణయించి అన్ని గురుకులాల్లో సంక్షేమ హాస్టల్లో మెనూ ఖచ్చితంగా అమలు చేసి భోజనం పరంగా విద్యార్థులు ఇబ్బంది రాకుండా అందిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో చురుగ్గా పనిచేస్తూ ప్రతిరోజు గురుకులాలు , సంక్షేమ హాస్టల్లను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రభుత్వ లక్ష్యం మేరకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేలా చూస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ సమాచారం అందిస్తే వెంటనే అవసరమైన సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ హేమావతి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలంటే మంచి విద్యా ముఖ్యమని అన్నారు. ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టల్లలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా లోని అన్ని గురుకులాలను తనిఖీ చేసి విద్యార్థులకు విద్య, భోజన, వసతి పరంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని, విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే మానసికంగా దూరంగా ఉంటారని శారీరకంగా, మానసికంగా ఎదగాలంటే క్రమశిక్షణ పాటిస్తూ తప్పక వ్యాయామం చేయాలనీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆర్ సి ఓ, డిసిఓ నరసింహచారి, విద్యాలయ ప్రిన్సిపాల్ లక్ష్మాంజలి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతకు ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి..)

పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్- మెదక్ ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమక ఉద్దేశం దేశ సమైక్యత, సేవా భావం పెంపొందించడంతోపాటు యువతి,యువకుల్లో వృత్తి నైపుణ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 530 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి ఒక పటిష్టమైన భారతదేశంగా ఏర్పాటు చేసి ప్రపంచ దేశాలకు మార్గదర్శకులు అయ్యారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యువతి,యువకులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రంలోని అన్ని కళాశాలలో ఉపన్యాస, వ్యాస రచర , రంగోలి లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ , ఎన్ సి సి, ప్రభుత్వ శాఖలైన పోలీస్, విద్య వైద్య ,ఇతర శాఖలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.భారతదేశాన్ని ఏక్ భారత్ ,శ్రేష్ఠ భారత్ గా తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రతి వ్యక్తికి దేశమే ముందు ఏదైనా ఆ తర్వాతే అని పేర్కొన్నారు. అనంతరం మేర యువభారత్ మెదక్ పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మేర యువభారత్ అధికారి రంజిత్ రెడ్డి, మెదక్ జిల్లా బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నామమాత్రపు కూల్చివేతలు...

### ఇద్దేశంలో అక్రమ నిర్మాణాల జోరు...

(మొదటి పేజీ తరువాయి..)

గుసగుసలాడుతున్నారు..ఇంద్రేశం పంచాయతీగా ఉన్నప్పటి,పాత పరిమిషన్లతో కొంతమంది బిల్డర్లు నిర్మాణాలు చేస్తున్న అధికారులు మాత్రం పట్టినట్టు వ్యవహరిస్తారు..పంచాయతీ పర్మిషన్లతో జి ప్లస్ 2, నిర్మించేది మాత్రం జి ప్లస్ 5 నిర్మిస్తున్నారు..

అయినా అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు..నాణ్యత లేకుండా ఇష్ట రాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్లపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మండిపడుతున్నారు..

కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం నామ మాత్రపు కూల్చివేతలు చేపట్టారు.

ఈ కూల్చివేత కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వేలాది మందికి నాణ్యమైన ఆహారం అందిస్తున్న అక్షయపాత్ర కృషి ప్రశంసనీయం



(మొదటి పేజీ తరువాయి..)

రాజనర్సింహా , టీజీఐసీసి ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తో కలసి ప్రారంభించారు . అనంతరం అక్షయ పాత్ర ఫౌండేషన్ నిర్వహిస్తున్న అతిపెద్ద కిచెన్ ను పరిశీలించారు . ఆధునిక వంట గదులను , స్నాక్స్ ,ఆటోమేటిక్ కూరగాయల వాషింగ్ , కటింగ్ మెషిన్ లను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం.......

**మిరుదొడ్డి ,మేజర్ న్యూస్ .......**

మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజున పిఏసిఎస్ ఛైర్మెన్ లింగాల రాజలింగా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి పండించిన పంటను దళారులకు చేతిలో మోసపోవద్దని అన్నారు. రైతులు మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని బయట దళారుల చేతిలో రైతులు మోసపోవద్దని అన్నారు. మొక్కజొన్నలు మద్దతు ధర క్వింట 2400/ రూ పొందాలని మొక్కజొన్న 14% శాతం తేమ పంటను వెను వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందికి తెలిపారు . ఈ కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మి నరసవ్వ , కోపరేట్ సెక్రటరీ రాజు, భగవాన్ రెడ్డి, ఏఈఓ రేఖ , మొగుళ్ళ మల్లేశం,,తుమ్మల బాలరాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు పుస్తె, మట్టెలు, బీరువాపంపిణీ

పేదింటి ఆడబిడ్డకు పుస్తె, మట్టలు, బీరువాపంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు. మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన సోమొల్ల సాయిలు లలిత చిన్న కుమార్తె పెళ్లి సందర్భంగా గ్రామానికి చెందిన డొనేషన్ ఫౌండేషన్ ద్వారా పుస్తె మట్టెలు రామ్మోహన్ రెడ్డి బీరువా శనివారంఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నరేష్ రెడ్డి, పండరి, బిక్షపతి, , అజీజ్,(అజ్జు), గణేష్, కనకయ్య,నర్సిములు, శ్రీశైలం, సత్యం, కర్ణకర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలి

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ,దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి.......అడ్లూరి లక్ష్మణ్ కుమార్...



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో విద్యా, వసతి, శానిటేషన్, ఆరోగ్యం విషయం లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్లోని స్టేట్ సాంబార్ లో జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీఓ సదానందం, జిల్లా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, పౌరసరఫరాల శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని గురుకులాలు , సంక్షేమ వసతి గృహాలలో చదువే విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నతమైన విలువలను విద్యార్థులకు అందించాలనేదే ముఖ్య ఆశయంతో ఉన్నారని అన్నారు. జిల్లాలోని గురుకులాల్లో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు. గురుకులాల్లో మిగిలిన సీట్ల గూర్చి ఆరా తీశారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాల సమస్యలు గూర్చి పూర్తి సమాచారం తమకు అందించాలని అధికారులను ఆదేశించారు. బెస్ట్ అవలెబుల్ స్కూల్ లలో పిల్లలు చదువు సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. స్కూల్ యూనిఫాం, బుక్స్, కాస్మోటిక్స్, ఆరోగ్య హాస్టల్ వసతి లో భోజన వసతి గూర్చి కల్పించాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలలో చేర్చడం జరుగుతుందని వారికి వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా విద్య, వసతి తో మంచి ఉన్నతమైన విలువలతో విద్యార్థులు గురుకులాల్లో విద్యను అందించాలన్నారు. అన్ని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలలో కామన్ డైట్ మెనూ పాటించాలని, వంట గది గురుకుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ నుండి ఆయా సంక్షేమ శాఖల అధికారులందరూ గురుకులలు, సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పర్యవేక్షించాలని అన్నారు. వికలాంగులకు సంక్షేమం కోసం ట్రై సైకిల్, పలు పరికరాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చెయ్యాలన్నారు. పెండింగ్ బిల్లులు, మరియు గురుకులాల్లో మౌలికవసతుల గూర్చి సంబంధిత బడ్జెట్ అతి త్వరలో సాంక్షన్ చేపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల

# విద్యార్థుల నీటి సమస్యను తీర్చిన..

# దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి...

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...



**దుబ్బాక /అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతరెడ్డి పేట గ్రామంలో గత 20 సంవత్సరాలుగా విద్యార్థులకు నీటి సమస్య ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎస్సి ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య ల దృష్టికి తీసుకురాగా వారు స్పందించి తక్షణమే విద్యార్థులకు నీటి వసతిని కల్పించేందుకు బోర్ వేయించి నీటి సదుపాయం కల్పించారు. అనంతరం చైర్మన్ వెంకటయ్య చేతిలో మీదుగా పాఠశాలలోని నూతన బోరును ప్రారంభించారు. అనంతరం చైర్మన్ వెంకటయ్య విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల మంచి విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని అన్నారు. విద్యార్థులు పాఠశాలలోని శౌచాలయాలు ఇతర మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని చైర్మన్ వెంకటయ్య దృష్టికి తీసుకురాగా వారు సమస్యలకు తక్షణ పరిష్కారం కలిపిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చైర్మన్ వెంకటయ్యకు విద్యార్థులు ఉపాధ్యాయులు శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో చైర్మన్ వెంకటయ్య తో పాటు నాయకులు జన్నారెడ్డి బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్టబోయిన యాదగిరి మాజీ ఎస్ ఎం సి చైర్మన్ గుర్రాల యాదగిరి మాజీ ఎంపీటీసీ చంద్రసాగర్ మాజీ ఏ ఎం సి డైరెక్టర్ దయాకర్ రెడ్డి చక్క నవీన్ యాద గౌడ్ బండి సంతోష్ గౌడ్ మాజీ సర్పంచ్ సాయ గౌడ్ బాల గౌడ్ పోచయ్య, బాలా గౌడ్ కాకి కొండల్ శ్రీనివాస్ నాయకులు బండి మురళి గౌడ్ లమేదర్ బబ్బి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు నాయకులుతదితరులు పలువురు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ బియ్యం పట్టివేత:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**



జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం (25.10.2025) దాడి నిర్వహించారు. ఈ దాడిలో కుల్చారం మండలం, పోతన్‌శెట్టిపల్లి గ్రామ పరిధిలోని ఎడుపాయల టీ-జంక్షన్ వద్ద, అక్రమంగా తరలిస్తున్న 370 పీడీఎస్ బియ్యం సంచులు (ప్రతి సంచి 50 కిలోలు) తీసుకెళ్తున్న ఒక డీ సీఎం వాహనాన్ని ఆపి పట్టుకున్నారు. పట్టుబడిన వాహనం మరియు బియ్యం సంచులను కుల్చారం పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, ఇటువంటి చర్యలపై ఎల్లప్పుడూ పోలీసుల నిఘా కొనసాగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఆలయాల వార్షికోత్సవం ప్రారంభం....

**మద్దూరు/దూల్మిట్ట,మేజర్ న్యూస్....**

దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామంలో నేటి నుండి ఈ నెల 28 వరకు శ్రీ రాజరాజేశ్వర స్వామి, ఆంజనేయస్వామి ఆలయాల 24వ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అర్చకులు తీగుళ్ల రామ్మూర్తి శర్మ వైదిక నిర్వహణలో 26న ఆదివారం గణపతి పూజ ప్రధాన కలశ స్థాపన, సామూహిక సత్యనారాయణ వ్రతములు, 27న సోమవారం అగ్ని ప్రతిష్ట, అభిషేకములు, చండీ హవనములు, 28న మంగళవారం అభిషేకములు, స్థాపిత దేవతా హవనము, బలిహారము, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వినియోగములు, మధ్యాహ్నం ఒకటి గంటలకు శ్రీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణం, అనంతరం మహా అన్నదాన కార్యక్రమాలను జరుపనున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కమిటీ సభ్యులు కోరారు.

# పలువురు అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారిని ప్రమర్శించినతెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య...

**దుబ్బాక మేజర్ న్యూస్:**

భూంపల్లి గ్రామ వాస్తవ్యులు అబ్బుల శ్రీనివాస్ భార్య అబ్బుల కవిత అనారోగ్యంతో బాధపడుతూ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య పరామర్శించారు,అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మిర్ దొడ్డి గ్రామానికి చెందిన తోట నర్సారెడ్డి భార్య బాధపడుతూ బంజారాహిల్స్ లోని రినోవా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని శనివారం రోజున చైర్మన్ వెంకటయ్య పరామర్శించారు,అలాగే అధైర్య పడవద్దు అని మనోధైర్యం ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.



# కెసిఆర్ కాలనీలో దోమల మందు పిచికారి





**రామాయంపేట మేజర్ న్యూస్**

కెసిఆర్ కాలనీ లో నెలకొన్న సమస్యలను తీర్చేందుకే కాలనీ సంఘం ఉందని సంఘం అధ్యక్షుడు కట్ట ప్రభాకర్ పేర్కొన్నారు శనివారం కాలనీలో నెలకొన్న దోమల సమస్యపై దోమల మందులు తీసుకొచ్చి మున్సిపల్ కార్మికులతో పిచికారి చేయించడం జరిగింది. కానీవాసులు ఎలాంటి డెంగ్యూ మలేరియా ఇతర వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు కోసమే సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు ఈ ఈ సమస్యను తీర్చేందుకోసం అక్క నివాసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది కాలనీలో ఏ పని చేయాలనుకున్నా కాలనీవాస సమక్షంలోని జరుగుతుందని తెలిపారు ఇప్పటికే ప్రభుత్వం మెదక్ ఎమ్మెల్యే మహినపల్లి రోహిత్ రావు తమ కాలానికి వివిధ అభివృద్ధి పనుల కోసం సుమారు నాలుగు కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది అన్నారు అంతే కాకుండా త్వరలోనే ఎమ్మెల్యే కార్మికు వచ్చి రోడ్డు పనులను ప్రారంభిస్తారని తెలిపారు అందుకోసమే కాలనీలోని కెసిఆర్ కమాన్ వద్ద శిలాఫలకాన్ని కూడా ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందన్నారు కార్యక్రమంలో లద్ద నరసింహులు ఇమ్రాన్ ఎల్లా గౌడ్, వెంకన్న నరసింహులు రవి ఎరుకల నరసింహులు శివశంకర్ గణేష్ రామచంద్రం వేరెంకొండ చంద్రం చాకలి స్వామి చాంద్ పాషా తదితరులున్నారు

## తక్షణమే స్కాలర్షిప్లు, మెస్, కాస్మోటిక్

# ఛార్జీలు విడుదల చేయాలి

**రాష్ట్ర ప్రథమ మహాసభలకు కదిలిన యు ఎస్ ఎఫ్ ఐ నాయకులు**

**విద్యార్థుల సమస్యలపై పోరాటాలకు నిజాంబాద్ లో కార్యచరణ**

**యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్**

**రామాయంపేట మేజర్ న్యూస్**

విద్య రంగ సమస్యలు పరిష్కరించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యచరణ రూపొందించి బడ్జెట్ విడుదల చేయాలని యు ఎస్ ఎఫ్ ఐ మెదక్ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు ఈ సందర్భంగా ఆయన రామాయంపేట మండల కేంద్రము లో మెదక్ జిల్లా వివిధ మండలాల నుంచి వచ్చిన కమిటి సభ్యుల తో కలిసి మహాసభల విజయవంతనికై గాల్లో బెలూన్స్ ఎగరవేస్తు జగన్ మాట్లాడుతూ.... నిజాంబాద్ జిల్లాలో మూడు రోజుల పాటు యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర మహా సభలు జరుగుతున్నాయని ఈ మహా సభలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా నుంచి విద్యార్థి సంఘం నాయకులు కదిలి రావడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ మహా సభలో విద్య రంగం గురించి విద్యార్థుల సమస్యల పై కార్యచరణ తీసుకొని రాబోయే రోజుల్లో ఉద్యమాలకు ముందడుగు వేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్ విద్యార్థులు కాస్మోటిక్ చార్జీలు రాక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు విద్యార్థుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని వారు తెలియజేశారు పెండింగ్ స్కాలర్షిప్ల గురించి పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. వ ం ప ్ శ ్ స ్ బ, ్ ల న ం విజయవంతం చేయడానికి మెదక్ నుండి వెళ్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు వంశి, వేణు,జిల్లా నాయకులు అభి, రాజు, మండల నాయకులు రాకేష్, నవీన్, రవి, శివ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## నగరంలో వాక్సినేషన్ హెల్త్ క్యాంప్..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో శనివారం అంగన్వాడీ కేంద్రంలోచిన్న పిల్లలకు వ్యాక్సిన్ టీకాలు వేశారు.అలాగే గర్భిణులు, బాలింతలకు బీపీ, షుగర్, జ్వరము మొదలగు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ ఉస్సేన్, ఏఎన్ఏం నిర్మల,ఏంఎల్ హెచ్పీ సౌజన్య,అంగన్వాడీ టీచర్ స్వప్న,ఆశా వర్కర్ కొమ్మట స్వప్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి పాదయాత్ర

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా ప్రచార రథంతో ఇంటింటికి పాదయాత్ర చేపట్టిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ కంటారెడ్డి తిరుపతి రెడ్డి, కార్పొరేటర్ మందాటి శ్రీనివాసరావు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో నేపథ్యంలో నియోజకవర్గంలోని ఫెజ్ -2 శ్రీరాంనగర్, కళ్యాణ్ నగర్ లలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ మద్దతుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి, కార్పొరేటర్ మందాటి శ్రీనివాసరావు ప్రచార రథంతో పాదయాత్రగా వెళుతూ ఇంటింటికి ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా కంటారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచార రథంతో పాదయాత్రగా ఇంటింటికి వెళ్తున్న మాకు ఓటర్ మహాశయుల మంచి స్పందన వస్తుందన్నారు. ఏది ఏమైనా భారీ మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తప్పకుండా గెలిపించుకుంటున్నామని ఓటర్లు బహిరంగంగానే మాటిస్తున్నారని కంటారెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో కంటరెడ్డి తో పాటు స్థానిక మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు సలీం, సోహెల్,స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పాటు మెదక్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## గంజాయి మత్తు పదార్థాలపై తనకి నిర్వహించిన పోలీసులు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.**

మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామాల్లో గత కొన్ని రోజులుగా గంజాయి మత్తు పదార్థాలపై పుకార్లు బాగానే వినిపించడంతో పోలీసులు వివిధ గ్రామాల్లో ప్రజలకు మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎప్పటికప్పుడు తనకి నిర్వహిస్తున్నారు కొల్చారం మండల కేంద్రంలో శనివారం బస్టాండ్ సమీప కిరాణా షాప్ లో గంజాయి మత్తు పదార్థాలపై కిరాణా షాపుల్లో జాగిలాలతో తనకి నిర్వహించిన కొల్చారం పోలీసులు ప్రజలు మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉంది తమ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు కాపాడుకుంటూ ఉండాలని తెలిపారు.

# బఫర్ జోన్ బలి... అక్రమాలు దౌర్జన్యంగా...

## ప్రకృతి రక్షణకు భంగం... బఫర్ జోన్లో ఆగని నిర్మాణాలు...
## చట్టం చేతులెత్తిన ప్రాంతం.. అక్రమాల అట్టడుగు రాజ్యం...
## అడ్డుపడితే చాలు... చట్టాన్ని తొక్కేసి కట్టడాలు...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వాణి నగర్ పెద్ద చెరువు అనుకొని బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నవి, పట్టించుకోవలసిన అధికారులంతా మౌనంగా ఉండడంపై స్థానికులు గుసగుసలాడుతున్నారు..సర్వే నంబర్ 174/A/B లో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న గాని అధికారులు పట్టించుకోకపోవడంతో కాలనీలో చర్చలు మొదలయ్యాయి. సామాన్యుడు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో 100 గజాల నిర్మాణం చేపట్టితే వెంటనే అధికారులు వాలిపోయి నిర్మాణాలని నేలమట్టం చేస్తారు..మరి ఇదెక్కడి అన్యాయం అంటూ ఉన్నవారికి పట్టం కడుతూ లేని వారిని తుంగలో తొక్కుతూ అధికారులంతా ఒక్కటే అని కాలనీ ప్రజలు మండిపడుతున్నారు..బఫర్ జోన్ లో భూములు లేఔట్లుగా మార్చి బహిరంగంగా ఫ్లాట్ల విక్రయాలు జరుపుతున్నారు..నియమాలను ఉల్లంఘిస్తూ వేగంగా ముందుకు సాగుతున్న నిర్మాణ పనులు. సరైన అనుమతులు లేకుండానే కట్టడాలకు విద్యుత్తు నీటి కనెక్షన్లు ఏర్పాటు. చెరువు అక్రమతో వర్షాకాలంలో ముంపు ప్రమాదం పెరుగుతల తో కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నాం. ఇరిగేషన్ ల్యాండ్లో ఘనంగా సాగుతున్న అప్రూవల్ లేని కట్టడాలు, నీటి ప్రవాహ మార్గాలపై నిర్మాణాలు భవిష్యత్తులో ప్రమాదాల హెచ్చరిక,ఇరిగేషన్ బఫర్ జోన్ ని రియాల్టర్ల ఆధీనంలోకి మార్చేస్తున్న పరిస్థితి ఏర్పడుతుంది. జలవనురుల రక్షణలో విఫలమవుతున్న ఇరిగేషన్ శాఖ అధికారులు..ఇరిగేషన్ డిపార్ట్మెంట్ దృష్టి పెట్టి వెంటనే చర్యలు తీసుకోవాలంటూ వాణి నగర్ ప్రజల డిమాండ్..

# చట్ పూజ సందర్భంగా చెరకు పంపిణీ

## ఉత్తర భారతీయులకు 10 లారీల చెరకు పంపిణీ.. చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..





**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలోని ఇస్నాపూర్ పాషా మైలారం బొల్లారం రామచంద్రపురం అమీన్పూర్ గుమ్మడిదల బొంతపల్లి కాజు పల్లి తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న 50 వేల మంది ఉత్తర భారతీయులకు 10 లారీల చెరుకు ను సొంత నిధులతో కొనుగోలు చేసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా వారికి అందజేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలకిని పొట్ట చేతులు పట్టుకొని వచ్చి పరిశ్రమలలో విధులు నిర్వహిస్తూ స్థానికంగా నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరికి సంక్షేమం ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. 20 సంవత్సరాలుగా పటాన్చెరువు స్వాతి చెరువు కట్ట పైన చట్ పూజ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం ఎల్లవేళలా అందిస్తున్నామని ఆయన తెలిపారు. త్వరలో సాగి చెరువు కట్ట పైన సూర్య దేవాలయం ఫంక్షన్ హాల్ నిర్మించబోతున్నట్లు ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ,చందోల్ మాజీ ఎమ్మెల్యే మనోజ్ కుమార్ సింగ్, గూడెం మధుసూదన్ రెడ్డి, ఉత్తర భారతీయులు సంక్షేమ సంఘం ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

# జగద్గురు విధుశేఖర భారతి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం...

## పీఠాధిపతి ఆశీర్వచనాలు.. పొందిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

హైదరాబాద్ నల్లకుంట శంకరమఠంలో శ్రీ శృంగేరి శంకర మఠానికి విచ్చేసిన జగద్గురు శృంగేరి పీఠాధీశ్వరులు విధుశేఖర భారతి స్వామిని శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు..ఈ సందర్భంగా స్వామివారికి పల సమర్పణ చేసి పటాన్చెరు నియోజకవర్గ ప్రజలను ఆశీర్వదించాలని ఆయన కోరారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అతి త్వరలో పటాన్చెరులో నిర్వహించబోయే శ్రీ శివపార్వతుల కళ్యాణం విశేష గురు వందన సభకు ముఖ్య అతిథిగా హాజరు కాలనీ ఆయన కోరారు. జగద్గురులు పీఠాధిపతులు తప్పకుండా విచ్చేస్తామని తెలిపారు. పటాన్చెరువు నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో 200 గుళ్ళు నిర్మించినట్లు ఎమ్మెల్యే స్వామికి విన్నవించారు..ప్రాంత ప్రజల అభ్యున్నతి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించి గురువరుల ఆశీర్వాదం నియోజవర్గ ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు..

# ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి...

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా నూతన రేషన్ కార్డు దారులకు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు బండల శ్రావణ్ కుమార్. పేట మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్ శనివారం పేర్కొన్నారు.. ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం రేషన్ కార్డు.. రేషన్ కార్డులు ఉన్న కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు.. మూడు ఫోటోలు.. బ్యాంక్ అకౌంట్.. కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల జిరాక్స్ పేపర్లను అందుబాటులో ఉన్న గ్యాస్ ఏజెన్సీ డీలర్ల వద్ద అందజేయాలన్నారు.. ఈ అవకాశాన్ని నూతన రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సద్యోగం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ బి జె వై ఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు..






# అకాల వర్షానికి అన్నదాత ఆగమాగం:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**

మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని రైతులు అకాల వర్షాలు పడడంతో రెండు రోజులుగా ఇబ్బందులకు గురవుతున్నారు రైతన్నలు వర్షాకాలంలో పండించే పంటకు రైతన్న ఎన్నో కష్టాలు పడి పంటను కాపాడుకుంటూ వస్తుంటే ఎడతెరపు లేకుండా వర్షాలు కురిసి రైతులను బాధపెడుతున్న వర్షం పంట చేతికి వచ్చి కుప్పలు కొట్టి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించి వారం రోజులుగా ఆరబెట్టిన వరి ధాన్యాన్ని కాంటలకు ఎక్కించే సమయానికి రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రైతు సోదరులు భయానికి గురవుతున్నారు గత వారం రోజులుగా వరి ధాన్యాన్ని ఆరబెట్టిన రైతులు తమ వరి ధాన్యాన్ని తొందరగా తరలించి ఏర్పాటు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని అధికారులను వేడుకుంటున్నారు.

# ఎల్ఐసిఅడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పుల్లూరి ప్రకాష్ స్వచ్ఛంద పదవీ విరమణ

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



ఎల్ఐసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పుల్లూరు ప్రకాష్ శనివారం స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు ఈ కార్యక్రమానికి పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ చందా శ్రీధర్, ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్, కొంపల్లి విద్యాసాగర్, అధ్యక్షులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఇరుకుళ్ళ ప్రదీప్ కుమార్, వాసవి క్లబ్ గవర్నర్, మంకాల బాలరాజు, బ్రాంచి మేనేజర్, ఎల్ఐసిఎస్, విజేందర్ రెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ టి. అల్లం రెడ్డి, అధ్యక్షులు, విద్యానగర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ, మాజీ బ్రాంచి మేనేజర్లు ఎం రాజేంద్ర ప్రసాద్, పచ్చిపులుసు ప్రసాద్, విశ్వనాథ రెడ్డి, రామస్వామి ఎల్ఐసి ఏజెంట్స్ డివిజన్ ప్రెసిడెంట్, పుల్లూరు ప్రకాష్ రిటైర్మెంట్ సందర్భంగా ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖులు విచ్చేసి ఘనంగా పుల్లూరు ప్రకాష్ దంపతులను సన్మానించారు.

# పోలీసు వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి బాషా.

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



శనివారం సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో జిల్లా ఎస్పీ,పరితోష్ పంకజ్, ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులకు నివాళ్ళు ఆరీపిస్తూ, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన సందర్భంగా, యువకులు రక్తదానం చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిబాషా, బీ ర్ స్ వి జిల్లా నాయకులు అఖిల్, భబన్, షేర్, సోహైలశ్యామ్ , సాయికుమార్,పవన్, నరేష్, రమేష్, శ్రీశైలం, సాయిచారి, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ , సీఐ రమేష్ ఎస్సై నర్సింలు, పోలీస్ బృందం అందరూ యువకులను, అభినందిస్తూ మరిన్ని ఇలాంటి సేవ కార్యక్రమలు చేస్తూ ముందుకు వచ్చి యువకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

# హరే రామ హరే కృష్ణ మఠం నుండి ఆధ్యాత్మికవేతలు రేపు రాక

**రేగోడు మేజర్ న్యూస్:**

హరే రామ హరే కృష్ణ హైదరాబాద్ ఆధ్యాత్మికవేతలు చెందిన ప్రభుజీలు రేపు సోమవారం 27 తేదీ రోజు మండలంలోని మక్త వెంకటాపురం గ్రామానికి సాయంత్రం 4 గంటలకు విచ్చేస్తున్నారని గ్రామస్తులు ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రభాతభేరి,గోపూజ,కీర్తనలు ,భజనలు,దీపారాధన ,హారతి, వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తి ప్రవచనాలు ఉంటాయని, అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రసాద వితరణ ఉంటుందని ఈ కార్యక్రమానికి భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

# పోలీసుల వలలో.. గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి

## మత్తు దందాపై మోస్తారు కొరడా.. ఒకరిని అరెస్ట్.. 10 కేజీల ఎండు గంజాయి స్వాధీనం...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు మండల పరిధిలోని ముత్తంగి గ్రామ శివారులోని ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ నెంబర్ 3 దగ్గర్లో గల సర్వీస్ రోడ్ పక్కన కూర్చొని గంజాయి విక్రయాలు చేస్తున్న సమాచారం మేరకు ఎస్సై నాగరాజు తన సిబ్బందితో అట్టి వ్యక్తిని అరెస్టు చేశారు..

పోలీసుల వివరాల ప్రకారం 24 10 2025 నాడు సాయంత్రం సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు గంజాయి విక్రయం చేస్తున్నాడని సమాచారం రాగానే తన సిబ్బందితో బయలుదేరి అట్టి వ్యక్తిని అరెస్టు చేశామని ఆయన తెలిపారు.

గంజాయి విక్రయించిన సంతోష్ మధుకర్ చావన్ 34 హుస్నాబాద్ జిల్లా మహారాష్ట్ర పోలీసులు తెలిపారు.సంతోష్ మధుకర్ చౌహాన్ దగ్గర నుండి 10 కేజీల ఎండు గంజాయి , ఒక సెల్ ఫోన్ స్వాధీనం పరుచుకున్నారు. కేసు నమోదు చేసి వ్యక్తిని రిమాండ్ కు తరలించారు.చకచక్కంగా గంజాయి విక్రయిస్తున్న



వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడంతో ఎస్సై నాగరాజు తన సిబ్బందిని, పై అధికారులు అభినందించారు.

# ఆన్లైన్ ఆఫర్లు, ఏపీకే ఫైల్స్ లాంటి నకిలీ లింక్స్ ఓపెన్ చేయవద్దు

## సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించిన ఎస్సై చైతన్య కిరణ్



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని రాయికోడ్ చౌరస్తా లో గల జ్ఞాన జ్యోతి పాఠశాలలో శనివారం నాడు విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించిన ఎస్సై చైతన్య కిరణ్ నివారణకు అప్రమత్తతే ప్రధాన ఆయుధం సమాజంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలైన ఆన్‌లైన్ ఆఫర్లు, డిస్కౌంట్లు అంటూ ఫేక్ లింక్స్ పంపి ఖాతాలను ఖాళీ చేయడం, వాట్సాప్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా నకిలీ ఎపికే లాంటి ఫైల్స్ పంపించడం వంటి పద్ధతులు మోసగాళ్లు విస్తృతంగా. ఉపయోగిస్తున్నారని ఇలాంటి విషయాల్లో ప్రజలు అప్రమత్తం 1. సోషల్ మీడియాలో కనిపించే ఆఫర్ డిస్కౌంట్ లింక్స్ ఎప్పటికీ ఓపెన్ చేయవద్దు. 2. ఇలాంటి లింక్స్ లేదా ఫైల్స్‌ను ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దు. 3. ముఖ్యంగా వాట్సాప్‌లో వచ్చే ఏవైనా ఎపికే ఫైల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయకండి.మోసపూరిత ఎపికే ఫైల్స్ ఉదాహరణల. ఎపికే లేదా ఏ ఇతర ఎపికే ఫైల్, ఇలాంటి ఫైల్స్ ఓపెన్ చేసిన వెంటనే, మీ ఫోన్ హ్యాక్ అవుతుంది. మీ ఫోన్ పూర్తిగా మోసగాళ్ల కంట్రోల్ లోకి వెళ్లిపోతుంది. ఫోన్‌లో ఉన్న డేటా, ఫోటోలు, కాంటాక్ట్స్ దొంగిలించబడతాయి.మీ బ్యాంక్ అకౌంట్స్ నుంచి డబ్బులు దోచుకుంటారు.ఎవరైనా మోసపూరిత లింక్స్ లేదా ఎపికే ఫైల్స్ గమనించినట్లయితే వెంటనే 1930 (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్) కు కాల్ చేయండి,లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి అని తెలిపారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, ఇలాంటి సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఎస్సై చైతన్య కిరణ్ సూచించారు ఈయొక్క కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది విద్యార్థులు ఉన్నారు



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హుల చేతుల్లోకే

## తహసిల్దార్ అశోక్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు

**కొండాపూర్, మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాల అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.మొత్తం 83 మంది లబ్ధిదారులకు ?83,09,623 విలువైన చెక్కులు శనివారం పంపిణీ చేయడం జరిగిందని తహసిల్దార్ అశోక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరే పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు నిధులు నేరుగా ఖాతాల్లో జమ అవుతున్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్. మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు వెంకటేశం గౌడ్, నరసింహులు, కిషన్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, రామారావు దేశ్పాండే, అనిల్, సునీల్, అనంత రాములు బి ఆర్ ఎస్ నాయకులు సైదాపూర్ మాజీ సర్పంచ్ రామా గౌడ్. మల్లేశం. వినోద్ నాయక్. నగేష్. కృష్ణమూర్తి. ఎర్రోళ్ల రవి. రఘునాథ్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు



# సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలి

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ,దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి.......అడ్లూరి లక్ష్మణ్ కుమార్...



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో విద్యా, వసతి, శానిటేషన్, ఆరోగ్యం విషయం లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్లోని స్టేట్ సాంబార్ లో జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీఓ సదానందం, జిల్లా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, పౌరసరఫరాల శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని గురుకులాలు , సంక్షేమ వసతి గృహాలలో చదువే విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నతమైన విలువలను విద్యార్థులకు అందించాలనేదే ముఖ్య ఆశయంతో ఉన్నారని అన్నారు. జిల్లాలోని గురుకులాల్లో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు. గురుకులాల్లో మిగిలిన సీట్ల గూర్చి ఆరా తీశారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాల సమస్యలు గూర్చి పూర్తి సమాచారం తమకు అందించాలని అధికారులను ఆదేశించారు. బెస్ట్ అవలెబుల్ స్కూల్ లలో పిల్లలు చదువు సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. స్కూల్ యూనిఫాం, బుక్స్, కాస్మోటిక్స్, ఆరోగ్య హాస్టల్ వసతి లో భోజన వసతి గూర్చి కల్పించాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలలో చేర్చడం జరుగుతుందని వారికి వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా విద్య, వసతి తో మంచి ఉన్నతమైన విలువలతో విద్యార్థులు గురుకులాల్లో విద్యను అందించాలన్నారు. అన్ని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలలో కామన్ డైట్ మెనూ పాటించాలని, వంట గది గురుకుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ నుండి ఆయా సంక్షేమ శాఖల అధికారులందరూ గురుకులలు, సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పర్యవేక్షించాలని అన్నారు. వికలాంగులకు సంక్షేమం కోసం ట్రై సైకిల్, పలు పరికరాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చెయ్యాలన్నారు. పెండింగ్ బిల్లులు, మరియు గురుకులాల్లో మౌలికవసతుల గూర్చి సంబంధిత బడ్జెట్ అతి త్వరలో సాంక్షన్ చేపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నీటి సమస్యను తీర్చిన..

# దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి...

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...

**దుబ్బాక /అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతరెడ్డి పేట గ్రామంలో గత 20 సంవత్సరాలుగా విద్యార్థులకు నీటి సమస్య ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎస్సి ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య ల దృష్టికి తీసుకురాగా వారు స్పందించి తక్షణమే విద్యార్థులకు నీటి వసతిని కల్పించేందుకు బోర్ వేయించి నీటి సదుపాయం కల్పించారు. అనంతరం చైర్మన్ వెంకటయ్య చేతిలో మీదుగా పాఠశాలలోని నూతన బోరును ప్రారంభించారు. అనంతరం చైర్మన్ వెంకటయ్య విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల మంచి విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని అన్నారు. విద్యార్థులు పాఠశాలలోని శౌచాలయాలు ఇతర మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని చైర్మన్ వెంకటయ్య దృష్టికి తీసుకురాగా వారు సమస్యలకు తక్షణ పరిష్కారం కలిపిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చైర్మన్ వెంకటయ్యకు విద్యార్థులు ఉపాధ్యాయులు శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో చైర్మన్ వెంకటయ్య తో పాటు నాయకులు జన్నారెడ్డి బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్టబోయిన యాదగిరి మాజీ ఎస్ ఎం సి చైర్మన్ గుర్రాల యాదగిరి మాజీ ఎంపీటీసీ చంద్రసాగర్ మాజీ ఏ ఎం సి డైరెక్టర్ దయాకర్ రెడ్డి చక్క నవీన్ యాద గౌడ్ బండి సంతోష్ గౌడ్ మాజీ సర్పంచ్ సాయ గౌడ్ బాల గౌడ్ పోచయ్య, బాలా గౌడ్ కాకి కొండల్ శ్రీనివాస్ నాయకులు బండి మురళి గౌడ్ లమేదర్ బబ్బి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు నాయకులుతదితరులు పలువురు పాల్గొన్నారు.



# సేంద్రియ ఎరువుల తయారీని సమర్థవంతంగా నిర్వహించాలి....

**దుబ్బాక మేజర్ న్యూస్:**



డంప్ యార్డ్ డిఆర్సిసి కేంద్రంలో నిల్వ ఉంచిన తడి పొడి చెత్తను ఎప్పటికప్పుడు వేరు చేసి తడి చెత్త వ్యర్థాల నుంచి చేపట్టే సేంద్రీయ ఎరువుల తయారీ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ కె.రమేష్ కుమార్ సిబ్బందికి సూచించారు. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట డంపు యార్డు డీఆర్సీసీ కేంద్రాన్ని ఆయన సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా తడి చెత్తతో తయారుచేసిన సేంద్రియ ఎరువులను పరిశీలించారు. డంపు యార్డ్ లో వ్యర్థాలను దహనం చేయవద్దని సిబ్బందికి సూచించారు. అనంతరం ధర్మాజీపేట ఏడవ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ సిబ్బంది సహకారంతో అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ కనెక్షన్ ను పునరుద్ధరించినట్టు తెలిపారు. నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం వద్ద ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను గడ్డిని పురపాలక సిబ్బంది ఆధ్వర్యంలో తొలగించినట్లు తెలిపారు. ఆ తర్వాత అదే వార్డులో నూతనంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేట్టు చొరవ తీసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. లచ్చపేట ఆదర్శ పాఠశాలలో 7 లక్షలతో చేపట్టి పూర్తిచేసిన మురుగు కాలువ నిర్మాణాన్ని పరిశీలించారు. ఆయన వెంట వర్క్ ఇన్స్పెక్టర్ బుస్స ప్రవీణ్ శానిటరీ అధికారి శ్రీకాంత్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

# పలువురు అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారిని ప్రమర్శించిన...

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...




**దుబ్బాక మేజర్ న్యూస్:**

భూంపల్లి గ్రామ వాస్తవ్యులు అబ్బుల శ్రీనివాస్ భార్య అబ్బుల కవిత అనారోగ్యంతో బాధపడుతూ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య పరామర్శించారు,అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మిర్ దొడ్డి గ్రామానికి చెందిన తోట నర్సారెడ్డి భార్య బాధపడుతూ బంజారాహిల్స్ లోని రినోవా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని శనివారం రోజున చైర్మన్ వెంకటయ్య పరామర్శించారు,అలాగే అధైర్య పడవద్దు అని మనోధైర్యం ఇచ్చారు.మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలి : రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా సమగ్రంగా పూర్తి చేయాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుండి అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, అసిస్టెంట్ రిజిస్ట్రేషన్ అధికారులు తో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ౧2002 ఎలక్టోరల్ జాబితాతో పోల్చి 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేయబడిందని, ఈ ప్రక్రియలో ఓటర్లను నాలుగు కేటగిరీలుగా విభజించామని తెలిపారు.కేటగిరీ ఎ: 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 జాబితాల్లో రెండింటిలోనూ ఉన్న ఓటర్లు కేటగిరీ బి: 1987 కంటే ముందు జన్మించి 2002 జాబితాలో లేకుండా 2025 జాబితాలో ఉన్న ఓటర్లు కేటగిరీ సి: 1987 నుండి 2002 మధ్య జన్మించి 2025 జాబితాలో ఉన్న ఓటర్లుకేటగిరీ డి: 2002 నుండి 2007 మధ్య జన్మించిన ఓటర్లు,ఈ నాలుగు కేటగిరీల్లో కలిపి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు.మొదట కేటగిరీ 'ఎ' జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా ధృవీకరించాలని, ఆ సమాచారం ఎలెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో ఆటోమేటిక్‌గా నమోదు అవుతుందని చెప్పారు. అనంతరం కేటగిరీ సి.డి లలో ఉన్న ఓటర్లను కేటగిరీ ఎ ఓటర్లకు మ్యాపింగ్ చేయడం జరిగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను ఏరో ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్‌వైజర్లు, బి ఎల్ వో లు వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని సూచించారు.జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ, బి ఎల్ ఓ లు , బి ఎల్ ఓ సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముందుగా కేటగిరీ %ూ% ఓటర్ల ధృవీకరణ పూర్తయ్యాక కేటగిరీ సి డి లను కేటగిరీ ఎ కు లింక్ చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా దశలవారీగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) మాధురి, ఆర్డీఓ రాజేందర్, ఎన్నికల సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# 20 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్ అందజేసిన ,ఎస్బిఐ దేవునూర్ శాఖ మేనేజర్.



**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని దేవనూరు గ్రామం లో వెలసిన (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) గజవాడ గ్రామానికి చెందిన ,మేతరి లచ్చమ్మ ఇటీవల యాక్సిడెంట్లో చనిపోవడం జరిగింది. నామిని మేతరి లక్ష్మయ్యకు 20 లక్షల రూపాయల చెక్కు అందజేసినారు. ఏ బ్యాంకులో అయినా అకౌంట్ కలిగి ఉండి ,ఒక సంవత్సరానికి 1000 రూపాయలు ఇన్సూరెన్స్ చెల్లించిన ప్రతి వ్యక్తికి ,20 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. ఏ విధమైన యాక్సిడెంట్ అయిన సరే, పాము కాటు, పిడుగుపాటు ,కరెంటు షాట్, వాహన యక్సిడెంట్ జరిగిన వారి కుటుంబానికి ,అండగా 20 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది అన్నారు మేనేజర్ నరేష్ బాబు. ప్రతి వ్యక్తి ,ప్రతి వ్యవసాయదారుడు తప్పకుండా ఇలాంటి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు .చెక్ అందజేసిన వారిలో మేనేజర్ నరేష్ బాబు, క్యాషియర్ ఎం ప్రశాంత్, సిబ్బంది రవికుమార్, సిహెచ్ రమేష్, లబ్ధిదారుడు లక్ష్మయ్య పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో మోస్తారు వర్షం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం, గడ్డపోతారం, బొల్లారం మున్సిపాలిటీల పరిధిలో శనివారం మధ్యాహ్నం మోస్తారు వర్షం కురిసింది. అకాల వర్షంతో రోడ్లపై నీరు నిలిచి బురద మయంగా మారాయి. ప్రజలు ఎక్కడికక్కడ స్తంభించిపోయారు. లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా వరద నీరు చేరింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అకాల వర్షం కారణంగా వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# వ్యవసాయ మార్కెట్ సర్వ సభ్య సమావేశం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



శనివారము నాడు సదాశివపేట వ్యవసాయ మార్కెట్ సర్వసభ సమావేశం వైస్ చైర్మన్ కంది కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో జూలై ఆగస్టు సెప్టెంబర్ మాసంలోని ఆదాయ వ్యయం ల గురించి మరియు మార్కెట్ అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది అలాగే వ్యవసాయ మార్కెట్ తరుపున ఇలాంటి కార్యక్రమాలు అయినా నిర్వహించడానికి సహకారం అందిస్తామని పేర్కొన్నారు ఈ సమావేశంలో మండలంలోని ఉచిత పశు వైద్యశిబిరం ల గురించి మరియు సిసిఐ పత్తి కొనుగోలు ప్రారంభం గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు శివకుమార్ మధుకర్ రెడ్డి నరేందర్ గౌడ్ చవాన్ సోమ్లా కొత్త లక్ష్మణ్ కుమార్ కొమ్ము రమేష్ యూసుఫ్ కళావతి మరియు మార్కెట్ కమిటీ కార్యదర్శి పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చెసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా PSR గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సంగారెడ్డి నియోజకవర్గానికి సంబందించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను మంత్రి దామోదర రాజనరసింహ తో కలసి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అందజేశారు...అర్హులైన లబ్ధిదారులు నెలల తరబడి చెక్కుల కోసం ఎదురుచూస్తున్నారని, నిధుల విడుదలలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని చింతా ప్రభాకర్ తెలిపారు...చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆలస్యం అయినందున చింతిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు... ఆలస్యం కాకుండా చెక్కుల పంపిణీ చేయాలని సూచించారు. TGIIC చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు....



# అభివృద్ధి నిధుల మంజూరు పై సమావేశం

**జిన్నారం మేజర్ న్యూస్:**

నూతనంగా ఏర్పడిన గడ్డపోతారం మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన విషయం తెలిసిందే.ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య అధికారులు సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నీటి సరఫరా , పైప్ లైన్లు , సిసి రోడ్లు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్లైన్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఈ నరసింహారాజు, మేనేజర్ పి. మధుసూదన్ రెడ్డి , కార్యదర్శులు నవీన్ , అనుపమ, సిబ్బంది పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ సర్వ సభ్య సమావేశం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



శనివారము నాడు సదాశివపేట వ్యవసాయ మార్కెట్ సర్వసభ సమావేశం వైస్ చైర్మన్ కంది కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో జూలై ఆగస్టు సెప్టెంబర్ మాసంలోని ఆదాయ వ్యయం ల గురించి మరియు మార్కెట్ అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది అలాగే వ్యవసాయ మార్కెట్ తరుపున ఇలాంటి కార్యక్రమాలు అయినా నిర్వహించడానికి సహకారం అందిస్తామని పేర్కొన్నారు ఈ సమావేశంలో మండలంలోని ఉచిత పశు వైద్యశిబిరం ల గురించి మరియు సిసిఐ పత్తి కొనుగోలు ప్రారంభం గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు శివకుమార్ మధుకర్ రెడ్డి నరేందర్ గౌడ్ చవాన్ సోమ్లా కొత్త లక్ష్మణ్ కుమార్ కొమ్ము రమేష్ యూసుఫ్ కళావతి మరియు మార్కెట్ కమిటీ కార్యదర్శి పాల్గొన్నారు